క్లుప్తంగా

అయ్యప్ప దేవస్థానానికి రూ.లక్ష విరాళం

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ అయ్యప్ప స్వామివారి దేవస్థానానికి దాతలు విరాళం అందజేశారు. జంగారెడ్డిగూడేనికి చెందిన యమసాని భాస్కర్‌రెడ్డి, సత్యకుమారి దంపతులు, కుమార్తె పోతుల మాధవి, సూర్యనారాయణ దంపతులు రూ.లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కమిటీ సభ్యులు తమ్మన వెంకటేశ్వరరావు, నెక్కలపడి సూర్య చంద్రరావు, గంగు జగన్మోహనరెడ్డి, పోలు మాల్యాద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిలో సప్తాహ ఉత్సవాలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి క్షేత్రంలో కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా సప్తాహ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్‌ అదాలత్‌

జంగారెడ్డిగూడెం: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు డిసెంబర్‌ 9న జంగారెడ్డిగూడెం కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌ అదాలత్‌ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌, జూనియర్‌ సివిల్‌ జడ్జి సీహెచ్‌ కిషోర్‌ కుమార్‌ తెలిపారు. ఈ లోక్‌ అదాలత్‌లో పెండింగ్‌ ఉన్న అన్ని సివిల్‌, క్రిమినల్‌, చెక్‌ బౌన్స్‌, మనోవర్తి కేసులు, బీఎస్‌ఎన్‌ఎల్‌, బ్యాంకు మొండి బకాయి తదితర కేసులను రాజీ చేసుకోవచ్చని ఆయన చెప్పారు. జాతీయ లోక్‌ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం 'జగనన్న గోరుముద్ద' లక్ష్యం

చింతలపూడి: విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే 'జగనన్న గోరుముద్ద' ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీపీ డాక్టర్‌ బి.రాంబాబు నాయక్‌ తెలిపారు. మండలంలోని రేచర్ల ఎంపీయూపీ పాఠశాలకు గురువారం వంట పాత్రలు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు నాణ్యమైన వంట పాత్రలు అందజేస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ కె.శివరామకృష్ణ, నరుకుళ్ళ సుబ్బారావు, డాక్టర్‌ వెంకట అప్పయ్య, విద్యా కమిటీ చైర్మన్‌ నరుకుళ్ళ పార్వతి, హెచ్‌ఎం ఎన్‌ఎస్‌ రాజేంద్రకుమార్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పోలవరం రూరల్‌: పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రంలో అమ్ముకోవాలన్నారు. సకాలంలో సొమ్ము చెల్లిస్తారన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా రైతులకు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌ దత్తి రాంబాబు, వైఎస్సార్‌ సీపీ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్‌, సొసైటీ అధ్యక్షుడు సాయిబాబ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.రాంబాబు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ద్వారకాతిరుమల: బాలల హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల చైల్డ్‌ డెవలప్‌మెంట్‌ ప్రాజెక్ట్‌ అధికారిణి పి.బ్యూలా సూచించారు. స్థానిక డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ గురుకుల పాఠశాల, కళాశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా చైల్డ్‌ ప్రొటెక్షన్‌ యూనిట్‌, చైల్డ్‌ రైట్స్‌ అడ్వకేసి ఫౌండేషన్‌ క్రాఫ్ట్‌ సంయుక్త ఆధ్వర్యాన గురువారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. చైల్డ్‌ ప్రొటెక్షన్‌ అధికారి ఆర్‌.రాజేష్‌ పోక్సో యాక్ట్‌ 2012పై అవగాహన కల్పించారు. క్రాఫ్ట్‌ జిల్లా కో ఆర్డినేటర్‌ ఎస్‌.రవిబాబు, డీసీపీయూ కౌన్సిలర్‌ బాలస్వామి, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ టీఎం మరియమ్మ, కళాశాల ప్రిన్సిపాల్‌ బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

టి.నరసాపురం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అధికారులకు సూచించారు. టి.నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌లు, వెల్ఫేర్‌ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాల కోసం మెటీరియల్‌ తీసుకుని ఇంకా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులతో నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోతే వారి వద్ద నుంచి మెటీరియల్‌ను వెనక్కి తీసుకుని ఇళ్లు నిర్మించేవారికి అందించాలని సూచించారు. కాలనీ ఇళ్ల నిర్మాణంలో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఉద్యోగులు కూడా అదే విధంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంగా కుమారి, దాకారపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన


కొయ్యలగూడెం: దిప్పకాయలపాడులో పల్లెకు పోదాం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు


జంగారెడ్డిగూడెం: సచివాలయం 6 వద్ద జరిగిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీఆర్‌ ఎలీజా


బుట్టాయగూడెం: కామయ్యకుంటలో సంక్షేమ పథకాల వివరాలను తెలిపే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


జంగారెడ్డిగూడెం రూరల్‌: లక్కవరంలో మహిళలకు పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌ సీపీ శ్రేణులు

జంగారెడ్డిగూడెం: ప్రజలను ధైర్యంగా ఓటు అడిగే హక్కు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని ఎమ్మెల్యే వీఆర్‌ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం 6వ సచివాలయం పరిధిలో గురువారం 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమం నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత దమ్మున్న నాయకుడు దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని ప్రజలను ప్రశ్నించారు. మీకు మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి అని అడిగే నాయకుడిని చూసి ఉండరన్నారు. చెప్పిన మాట చెప్పినట్లు చేయడమే సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ధైర్యమన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్‌ బత్తిన లక్ష్మి, వైస్‌ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీ రత్నం, వైఎస్సార్‌ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, జిల్లా యూత్‌ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్‌, కౌన్సిలర్‌లు తడికమళ్ల మురళి, ఎల్‌.వెంకటేశ్వరరావు, జేసీఎస్‌ జిల్లా కన్వీనర్‌ చింతా అనిల్‌కుమార్‌ గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పల్లెకు పోదాం

కొయ్యలగూడెం: పండుగ వాతావరణంలో పల్లెకు పోదాం కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అందుకు సంక్షేమ పథకాలు పొందిన ప్రజల ఆనందమే కారణం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. గురువారం దిప్పకాయలపాడు గ్రామంలో వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ గొడ్డటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లెకు పోదాం, 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమాలకు ఆయన హాజరై మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని 80 శాతానికి మందికిపైగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునేందుకు వారు ఆత్రుతతో ఉన్నారని అన్నారు. జనసేన, టీడీపీ పార్టీలు తోడు దొంగలని.. జాగ్రత్త అంటూ బాలరాజు ప్రజలకు సూచించారు. కిచప్పగూడెం రోడ్డులో ఇంటింటికి తిరుగుతూ 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. అంటూ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందారు. కన్నాపురం మెయిన్‌ రోడ్‌లోని వైఎస్సార్‌ సీపీ పతాకా ఆవిష్కరణ కార్యక్రమం సర్పంచ్‌ సున్నం శాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీల చాంబర్‌ జిల్లా అధ్యక్షుడు సుంకర వెంకటరెడ్డి, ఎంపీపీ గంజిమాల రామారావు, వైస్‌ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ తాడిగడప రామకృష్ణ, పీఏసీఎస్‌ అధ్యక్షులు గొడ్డటి రాణి, గిద్దె సూర్యచంద్రరావు, ఎస్కే నాగూర్‌, కురసం మురళి,పునెంకన్నయ్య, తగరం ఆశీర్వాదం పాల్గొన్నారు.

పొరుగు రాష్ట్రాలకు ఏపీ ఆదర్శనీయం

కుక్కునూరు: పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు అన్నారు. గురువారం మండలంలోని పెద్దరావిగూడెం సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమం జరిగింది. నరసింహరాజు పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలను పక్క రాష్ట్రాలు కూడా అమలు చేసేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకుంటున్నారనీ.. ఇది చాలు ఆంధ్రప్రదేశ్‌కు మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలనడానికి అన్నారు. కార్యక్రమంలో ఆవుల బాలక్రిష్టారెడ్డి, జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు, వైస్‌ ఎంపీపీ గాడిద రామచంద్రం, పోలగాని వెంకట్రావు, ఎల్లంకి లక్ష్మణ్‌రావు, ఆచంట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విప్లవాత్మక మార్పులు

చింతలపూడి: తన పాలన ద్వారా ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వైఎస్సార్‌ సీపీ పట్టణ కన్వీనర్‌ కొప్పుల నాగేశ్వరరావు అన్నారు. 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమంలో భాగంగా గురువారం నాగిరెడ్డిగూడెం సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్‌ ఎస్‌.రాంబాబు, సచివాలయాల కన్వీనర్‌ ఎస్‌.దుర్గారావు, రామరాజు నాయక్‌, వి.కోట్లు, జయరామ్‌, మరియన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ రావాలి

జంగారెడ్డిగూడెం రూరల్‌: మండలంలోని లక్కవరంలో గురువారం 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. సంక్షేమం ఇలానే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ గెల్లా వెంకట రమణ, వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్‌ గురజాల పార్థసారధి, పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మ గురునాధరెడ్డి, నాయకులు దల్లి నాగేశ్వరరావు, రామకృష్ణ, మల్లెల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పథకాల బోర్డు ఆవిష్కరణ

పోలవరం రూరల్‌: పోలవరం మండలం ఎల్‌ఎన్‌డీ పేట పునరావాస కేంద్రం వద్ద 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలిపే బోర్డును ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్‌ పైదా నాగరాజు, సచివాలయ కన్వీనర్‌ మాదేపల్లి సాయి రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్‌ షేక్‌ ఫాతిమున్నీసా, ఐటీడీఏస్‌ చైర్మన్‌ జి.అనిల్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగనే రావాలి

ద్వారకాతిరుమల: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ ప్రతాపనేని వాసు అన్నారు. మండలంలోని సీహెచ్‌ పోతేపల్లిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ చెలికాని రాజబాబు, వాసు హాజరయ్యారు. ముందుగా వాసు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే గెలిపించుకుని, సీఎం చేసుకోవాలని అన్నారు. అలాగే గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాత్రి సచివాలయంలో వాసుతో పాటు పలువురు పార్టీ నేతలు పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్‌, జేసీఎస్‌ కన్వీనర్‌ భోగరాజు సాయికృష్ణ, జి.కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌ చెలికాని సంజయ్‌, ఎంపీటీసీ పల్లపాటి ధర్మారావు, కొమ్మర, దొరసానిపాడు ఎంపీటీసీలు మానుకొండ కన్నయ్య, అల్లాడ హరేరామ కృష్ణ, కోడిగూడెం, ఐఎస్‌ జగన్నాథపురం సర్పంచ్‌లు మానుకొండ ప్రసాద్‌, పసుపులేటి ఏసుబాబు, కోడిగూడెం, జి.కొత్తపల్లి, మద్దులగూడెం, సీహెచ్‌ పోతేపల్లి పార్టీ గ్రామ కమిటీల అధక్షులు చెలికాని బుల్లియ్య, దాసరి ఏసురత్నం, గంజి మురళి, బాలస్వామి, దాసరి రాంబాబు, యాచమనేని నాగేశ్వరరావు, పార్టీ మండల యూత్‌ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కామయ్యకుంటలో 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌'

బుట్టాయగూడెం: మండలంలోని కామయ్యకుంటలో 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌'లో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఆర్‌బీకే సమీపంలో జెడ్పీటీడీ మొడియం రామతులసి, సర్పంచ్‌ పెడకం విజయలక్ష్మి, వైస్‌ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావులు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వం అమలు చేసిన పథకాల బోర్డును ప్రారంభించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొవ్వాసి వరలక్ష్మి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కామయ్యపాలెంలో..

జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను పార్టీ మండల కన్వీనర్‌ చందా ప్రసాద్‌ ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాల కుట్రలను ఎండగట్టారు. పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోర్సా పోచమ్మ, సర్పంచ్‌ బోడిక భోగేశ్వరరావు, వైస్‌ ఎంపీపీ ఉప్పల లలితకుమారి, జేఏసీ కన్వీనర్‌ వనమా రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు బోదా శ్రీనివాసరెడ్డి, నాయకులు చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, బూరుగు ప్రేమ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాలు

లింగపాలెం: సంక్షేమ పథకాలు పారదర్శకంగా పేద ప్రజలకు చేరాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎంపీపీ మునునూరి వెంకటలక్ష్మి అన్నారు. ఆశన్నగూడెం గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సమస్యలు తెల్సిన వ్యక్తిగా జగనన్న అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. పార్టీ జెండాను ఎంపీపీ వెంకటలక్ష్మి, సర్పంచ్‌ పద్మజ ఆవిష్కరించారు. మాజీ ఏఎంసీ చైర్మన్‌ మండలపు సాయిబాబు, వైఎస్సార్‌ సీపీ మండల నాయకుడు మునునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్‌ అన్నపనేని శాంతరావు, మార్కెట్‌ మార్డు డైరెక్టర్‌ కుప్పాల రామకృష్ణ, పార్టీ నాయకులు రావి కొండయ్య, మండలపు నరిశింహారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాలన్నీ జగనన్న పాలన వైపే చూస్తున్నాయి

కామవరపుకోట: దేశంలోని రాష్ట్రాలన్నీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి పరిపాలన వైపే చూస్తున్నాయని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్‌, వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ మిడతా రమేష్‌బాబు అన్నారు. మండలంలో ఈస్ట్‌ యడవల్లిలో గురువారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, గ్రామానికి అందించిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్‌ సత్యనారాయణ, గంటా రామచంద్రరావు, డాక్టర్‌ నాగరాజు, గృహ సారథులు వైఎస్సార్‌ సీపీ నాయకులు పాల్గొన్నారు.


కామవరపుకోట: ఈస్ట్‌ యడవల్లిలో బ్రోచర్లను అందజేస్తున్న, ఎంపీపీ, జెడ్పీటీసీ

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

టి.నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల కన్వీనర్‌ శ్రీను రాజు అన్నారు. మండలంలోని మక్కినవారిగూడెంలో గురువారం సాయంత్రం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల వివరాల బోర్డును ప్రదర్శించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ధారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌ సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, సహకార సంఘం చైర్మన్‌ పిన్నమనేని చక్రవర్తి, మండలపు మూర్తి, సిరిమళ్ళ విష్ణు, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ ఆచంట నాగమణి, ఉప సర్పంచ్‌ ఎస్‌.అరుణ, తడికమళ్ళ రత్నం, విస్సంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.


టి.నరసాపురం: మక్కినవారిగూడెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన నాయకులు


కుక్కునూరు: పెద్దరావిగూడెంలో మాట్లాడుతున్న కుచ్చర్లపాటి నరసింహరాజు


లింగపాలెం: ఆశన్నగూడెంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ, సర్పంచ్‌


ద్వారకాతిరుమల: సీహెచ్‌ పోతేపల్లిలో వైఎస్సార్‌ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రతాపనేని వాసు


పోలవరం రూరల్‌: ఎల్‌ఎన్‌డీ పేట పునరావాస కేంద్రం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరెడ్డి


చింతలపూడి: నాగిరెడ్డిగూడెంలో వైఎస్సార్‌ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన

చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం రూరల్‌: రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేస్తోందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైతు నుంచి కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముందుగానే గోనె సంచులను రైతులకు అందించినట్లు చెప్పారు. తేమ, నూక శాతం నిర్ధారణకు మినీ మిల్లింగ్‌ మెషీన్‌ అందుబాటులో ఉందన్నారు. ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు రైతులు తనతో పాటు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ సలహా మండలి సభ్యుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే 1967 టోల్‌ ఫ్రీ నెంబర్‌ ద్వారా రైతులు సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌ గుబ్బల సత్యవేణి, ఆర్డీవో అద్దయ్య, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి, వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, కో ఆప్షన్‌ సభ్యులు లాల్‌ అహ్మద్‌, వ్యవసాయ శాఖ ఏడీ బుచ్చిబాబు, సచివాలయాల మండల కన్వీనర్‌ గురజాల పార్థసారథి తహసీల్దార్‌ స్లీవ జోజి, వైఎస్సార్‌ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గుర్వాయిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే వీఆర్‌ ఎలీజా

జంగారెడ్డిగూడెం: సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వ ధ్యేయమని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్‌ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం 19వ వార్డు ఉప్పలమెట్టలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం వ్యక్తిగత అభివృద్ధికి అడ్డు కాకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. అలాగే ప్రజలకు ఆర్థిక వనరులను అందించే క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూతతో ఉపాధి మార్గాలు సృష్టించుకుని పేదరికాన్ని జయించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో దూరదృష్టి కలిగిన వ్యక్తి అని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. కాగా, గడప గడపకు కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా ఎలా లబ్ధి చేకూరిందో ప్రజల నుంచి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉన్నారా, వారికి ఇప్పటి వరకు ఎందుకు లబ్ధి చేకూరలేదో తెలుసుకుని, వారికి కూడా ప్రభుత్వ పథకాలను అందించేలా అధికారులను ఆదేశించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ బత్తిన లక్ష్మి, వైస్‌ చైర్మన్‌ ముప్పిడి వీరాంజనేయులు, వైఎస్సార్‌ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య, సచివాలయ కన్వీనర్‌ మాకబోయిన మురళి, జిల్లా యూత్‌ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్‌, జిల్లా జేసీఎస్‌ కన్వీనర్‌ చింత అనిల్‌ కుమార్‌ గౌడ్‌, పార్టీ జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యుడు గెద్దాడ శ్రీనివాస్‌, చింతలపూడి మార్కెట్‌ యార్డ్‌ వైస్‌ చైర్మన్‌ తాతకుంట్ల రవి, కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


గడప గడపకు మన ప్రభుత్వంలో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

అటవీ సంరక్షణ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

జంగారెడ్డిగూడెం: పర్యావరణాన్ని ధ్వంసం చేసే అటవీ సంరక్షణ సవరణ చట్టం – 2023ను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌ఓ, ఎన్‌వైఎస్‌ ఆధ్వర్యాన జంగారెడ్డిగూడెంలోని తల్లాడి సత్తిపండు గౌడ సంఘ భవనంలో ఆదివాసి విద్యార్థుల సదస్సు నిర్వహించారు. పీడీఎస్‌ఓ జిల్లా కార్యదర్శి ఎస్‌.మోహన్‌ అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్‌ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అడవుల్లో నిక్షిప్తమై ఉన్న సహజ సంపదను యథేచ్ఛగా తరలించుకుపోయేలా అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు చేసిందని, ఈ చట్టాల వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లడమే కాక గిరిజనుల సంస్కృతి సాంప్రదాయలు దెబ్బతినడం, గిరిజన విద్యార్థులు చదువుకు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎన్‌వైఎస్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కే బాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టాన్ని సవరణ చేయడం ద్వారా వాస్తవాధీన రేఖ నుంచి దేశం లోపలికి 100 కిలో మీటర్ల పరిధిలో గల 7 లక్షల చదరపు కిలో మీటర్ల భూమి ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండానే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లేలా చట్టాన్ని సరించారన్నారు. కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి కుంజం రామారావు గిరిజన విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పరిశీలన

పోలవరం రూరల్‌: పోలవరం మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసింది. పోలవరంలోని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్‌ హెల్త్‌ క్లీనిక్‌లను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్‌లతో సమీక్షించి సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. అలాగే సమస్యలపై కూడా ఆరా తీశారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు, పట్టిసీమ ఎత్తిపోతల నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. కేంద్ర బృందం సభ్యులు రాజేష్‌, అలోక్‌ శివం, అమృత్‌, అమిత్‌ నమో వెంట నోడల్‌ అధికారి గోపాలకృష్ణ, పోలవరం మండల పరిషత్‌ కార్యాలయ ఏవో సీహెచ్‌ శ్రీనివాసబాబు ఉన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల అసంతృప్తి

కొయ్యలగూడెం: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల పరిషత్‌ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి గంగరాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ గంజిమాల రామారావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపణలు చేశారు. గత మూడు పర్యాయాలుగా అజెండా అంశాలను ప్రస్తావించకుండా తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. గత సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్‌ నిధుల కేటాయింపుపై సమాచారం కోరినప్పటికీ ఇప్పటి వరకు అధికారులు వివరాలు తెలపలేదని అన్నారు. సీఎం రిలీఫ్‌ ఫండ్‌ లబ్ధిదారులకు అందజేసే విషయాన్ని ప్రజాప్రతినిధులకు తెలపడం లేదన్నారు. నూతన మండల పరిషత్‌ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు నిధులకు సంబంధించిన వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్‌ చేశారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, పీఏసీఎస్‌ అధ్యక్షుడు మంతెన సోమరాజు, సర్పంచుల ఛాంబర్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, విప్‌ గంటా శ్రీను, సూపరింటెండెంట్‌ విజయ్‌ కుమార్‌, పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణం కొవ్వూరు రోడ్డులో 11 కేవీ లైన్‌ పోల్స్‌ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బైనేరు సబ్‌ స్టేషన్‌ పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్‌ సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్‌ ఈఈ పి.రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత బస్టాండ్‌ ఏరియా, బుట్టాయగూడెం రోడ్‌, మార్కండేయపురం, ఇండస్ట్రీయల్‌ ఏరియాల వినియోగదారులు సహకరించాలని కోరారు.